PRGI NO: APTEL/26/A1204
# కింగ్
డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

## ఉద్యోగుల ఫ్రెండ్లీగా కూటమి ప్రభుత్వం
### సీఎం చంద్రబాబును కలిసిన వివిధ ఉద్యోగ సంఘాల నేతలు

అమరావతి
ఉద్యోగులకు మేలు చేసేలా ఇటీవల కెబినెట్ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. 2004 సెప్టెంబర్ ముందు వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేషన్లకు చెందిన సంస్థలు, గురుకులాలకు చెందిన ఉద్యోగులకు పదవి విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచడం వంటి నిర్ణయాలు తీసుకుంది. గత కెబినెట్లో ఈ నిర్ణయాలు తీసుకున్నప్పటి నుంచి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలుస్తూనే ఉన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు.

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 84 ఎడిటర్: కలిదిండి రఘురామ రాజు మంగళవారం 30 జూన్ 2026 వెల -3 పేజీలు -8

# కష్టపడి చదవండి.. మీ కలలు నెరవేర్చే బాధ్యత నాది: మంత్రి నారా లోకేశ్

త్వరలో రాష్ట్ర విద్యారంగంలోకి ఏఐ ట్యూటర్‌ను తీసుకొస్తామని ప్రకటన
సమాజంలో మార్పు కోసం కొంతమంది విద్యార్థులైనా రాజకీయాల్లోకి రావాలని పిలుపు
షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలు విని తక్షణ సాయంపై హామీలు
ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని వెల్లడి



మంగళగిరి

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాం.. ఆస్తులు జప్తు చేశాం

దీని కారణంగా క్రైమ్ రేటు 14 శాతం తగ్గిందని వెల్లడి
ఈగిల్ వింగ్ అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని కితాబు-: అనిత

అమరావతి



# జగన్ పాలనలో రాయలసీమలో రక్తపుటేరులు పారాయి: బీసీ జనార్ధన్

కూటమి ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న జనార్ధన్
అభివృద్ధికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని కితాబు
గొడ్డలి పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని వ్యాఖ్య

అమరావతి



# వాళ్ల కోసమే పవన్ పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నారు: నాగబాబు

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికే పవన్ ఆ శాఖ తీసుకున్నాడని వెల్లడి
అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెడతామన్న నాగబాబు
గిరిజన గ్రామాలకు 1,069 కిలోమీటర్ల రోడ్లు వేశామని వెల్లడి
గిరిజన గ్రామాల్లో అదనపు మౌలిక వసతులు కల్పిస్తామన్న నాగబాబు


అరకు



# ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి: సీఎం చంద్రబాబు

అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు గర్వపడాలన్న సీఎం
నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశం
రూ.50,999 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడి
ప్రతి రెండు నెలలకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష జరుపుతామన్న చంద్రబాబు
అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఐకానిక్‌గా ఉండాలని సూచన

అమరావతి



దేశం గర్వించే రాజధాని అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఇది కేవలం కట్టడాల నిర్మాణం కాదని, ఓ చరిత్ర నిర్మాణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న కాంట్రాక్టు సంస్థలు, తాము ఒక బ్రాండ్‌ను సంపాదిస్తున్నామన్న భావనతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

# వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కళ్యాణ్

రెండు భుజాలకు గాయాలతో బాధపడుతున్న పవన్
కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో చేరనున్న డిప్యూటీ సీఎం
ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ముంబై పయనం

ముంబై



# ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం.. ఆ తేదీ తర్వాత పెట్రోల్ బండ్ల రిజిస్ట్రేషన్ బంద్

'ఢిల్లీ ఈవీ పాలసీ 2026'కు ఢిల్లీ కేబినెట్ ఆమోదం
వినియోగదారులకు రూ.15,000 కోట్ల మేర ప్రయోజనాలు కల్పన
ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు రద్దు
కాలుష్య రహిత రాజధానిగా మార్చడమే ప్రధాన లక్ష్యం
జూలై 1 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వచ్చే అవకాశం

'ఢిల్లీ





దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "ఢిల్లీ ఈవీ పాలసీ 2026"కు తమ కేబినెట్ ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి రేఖా గుప్తా సోమవారం ప్రకటించారు. ఈ కొత్త విధానం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చి, 2030 మార్చి 31 వరకు కొనసాగే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

ఈ పాలసీ ద్వారా రాబోయే నాలుగేళ్లలో పౌరులకు సుమారు రూ. 15,000 కోట్ల ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. ఇందులో భాగంగా, ప్రభుత్వం నేరుగా రూ. 7,000 కోట్లను ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయనుంది. మరో రూ. 8,000 కోట్లను పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాల రూపంలో ఈవీ వినియోగదారులకు అందిస్తుంది. లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు ఆమోదం తర్వాత ఈ పాలసీ అధికారికంగా

# నా సొంత స్థలాన్ని ఆక్రమించుకుని వైసీపీ కార్యాలయం కట్టారు అశోక్ గజపతిరాజు

విజయనగరం



గత వైసీపీ ప్రభుత్వం తన సొంత స్థలాన్ని అక్రమంగా లాక్కుందని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు మండిపడ్డారు. రాత్రికి రాత్రే తన స్థలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చేసి, అక్కడ వైసీపీ జిల్లా కార్యాలయాన్ని నిర్మించారని తెలిపారు.

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని... తన ప్రైవేట్ ఆస్తిని ప్రభుత్వ భూమిగా మార్చేశారని అన్నారు. అలా మార్చిన స్థలంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే మున్సిపల్ రూల్స్ బ్రేక్ చేస్తూ వైసీపీ కార్యాలయాన్ని నిర్మించారని దుయ్యబట్టారు. దీనిపై గత సంవత్సరమే తాను విజయనగరం జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశానని తెలిపారు.

ఈ వ్యవహారంపై తాను ప్రశ్నిస్తే... గత జగన్ ప్రభుత్వం తిరిగి తనపైనే అనేక అక్రమ కేసులు నమోదు చేసి వేధించిందని

# కష్టపడి చదవండి.. మీ కలలు నెరవేర్చే బాధ్యత నాది: మంత్రి నారా లోకేశ్

"మీరు కష్టపడి చదవండి.. విద్యాశాఖ మంత్రిగా మీ కలలను సాకారం చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని సీఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. గత ఏడాది టెన్త్, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా, ఆసక్తికరంగా సాగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 'డ్రీమ్ వాల్స్', 'గ్రాటిట్యూడ్ వాల్స్'పై విద్యార్థులు రాసిన మాటలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని లోకేశ్ తెలిపారు. విద్యార్థులు అద్భుతమైన సలహాలు ఇచ్చారని, వారిలో కొంతమంది అయినా రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లో ఉండటం వల్లే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విద్యా సంస్కరణలు ఏపీలో తీసుకురాగలుగుతున్నానని అన్నారు.

త్వరలో ఏఐ ట్యూటర్.. బలోపేతం కానున్న గ్రంథాలయాలు

వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ఆకాంక్షలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాకినాడకు చెందిన క్రాంతి అనే విద్యార్థి స్కూలు స్థాయి నుంచే కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై శిక్షణ, మోటివేషన్ క్లాసులు, లైబ్రరీల అవసరాన్ని ప్రస్తావించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలను ప్రక్షాళన చేస్తున్నామని, పుస్తకాలు చదవడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు.

మండలం, నియోజకవర్గం, జిల్లా, జోనల్ స్థాయిలో లైబ్రరీలను బలోపేతం చేస్తామని, ఏడాదిలోగా అమరావతిలో ప్రపంచస్థాయి గ్రంథాలయాన్ని నిర్మించబోతున్నామని హామీ ఇచ్చారు. మరో విద్యార్థిని అన్నపూర్ణేశ్వరి ఎన్‌సీసీ, కంప్యూటర్ ల్యాబ్ కావాలని కోరగా, త్వరలోనే రాష్ట్రంలోకి ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నామని, అలాగే ఏపీకి ప్రత్యేకంగా ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్‌ను కేంద్రం మంజూరు చేసిందని శుభవార్త తెలిపారు.

విద్యార్థుల భావోద్వేగ కథలు.. మంత్రి భరోసా

కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత కష్టాలను, ఉన్నత లక్ష్యాలను పంచుకున్నారు. కదిరికి చెందిన షేక్ చాందిని, ఇంటర్‌లో 1000కి 991 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచానని, తన తండ్రి గుండె జబ్బుతో బాధపడుతున్నారని, ఆయన కోసమే కార్డియాలజిస్ట్ కావాలనుకుంటున్నానని తెలిపింది. నీట్ కోసం కోచింగ్ ఇప్పించాలని కోరగా, అందుకు పూర్తి సహాయం అందిస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

టెక్కలికి చెందిన అనన్యశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిణిగా విజన్ 2047 సాధనకు కృషి చేస్తానని చెప్పింది.

ఆత్మకూరుకు చెందిన షేక్ అనీషా, పాఠశాల స్థాయి నుంచే పోటీపరీక్షలకు శిక్షణ ఇవ్వాలని కోరగా, రాబోయే ఐదేళ్లలో 10, 11, 12 తరగతుల విద్యార్థులు చదువుతో పాటు కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రణాళిక రచిస్తామని లోకేష్ వెల్లడించారు. ప్రకాశం జిల్లా విద్యార్థి పవన్ సాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ కోరగా.. రాబోయేది ఏఐ విప్లవమని, పాఠశాల స్థాయి నుంచే ఏఐ ల్యాబ్స్, ఫండమెంటల్స్‌పై శిక్షణ ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు.

చదువు మధ్యలో ఆగకూడదు.. అండగా ఉంటా

అనంతపురం జిల్లా నార్పలకు చెందిన మనీష, తన తండ్రి చదివించలేని పరిస్థితుల్లో ఉన్నారని కన్నీటిపర్యంతమవ్వగా, మంత్రి లోకేష్ చలించిపోయారు. "ధైర్యంగా ఉండు, నీ చదువుకు నేను సాయం చేస్తా" అని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో ఆపకూడదనేదే తన లక్ష్యమని, అలాంటి వారిని గుర్తించి చేయూతనిస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లాకు చెందిన భాగ్యం అనే విద్యార్థిని, చిన్నతనంలోనే పెళ్లయినా ఆరేళ్ల తర్వాత మళ్లీ చదువు ప్రారంభించి ఒకేషనల్ కోర్సులో 990 మార్కులతో టాపర్‌గా నిలిచానని, ఇప్పుడు డిగ్రీ చదవాలని ఉందని చెప్పగా, ఆమెకు కూడా సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఓ విద్యార్థిని అడిగిన ప్రశ్నకు సమాధానంగా, తాను ఎప్పుడూ బట్టీ కొట్టలేదని, తన బలం అప్లికేషన్, ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్ అని లోకేశ్ తన విద్యార్థి జీవితాన్ని గుర్తుచేసుకున్నారు. శంఖవరం విద్యార్థిని స్వాతి తన గ్రామంలోని రోడ్డు దశాబ్దాలుగా అధ్వానంగా ఉందని చెప్పగా, మూడు నాలుగు నెలల్లో రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు. విద్యార్థులకు శారీరక విద్యతో పాటు మానసిక ఆరోగ్య అవగాహన కూడా కల్పించాలని విశాఖ విద్యార్థి శ్రీహర్ష చేసిన సూచనను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమం కేవలం సత్కారాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలకు, ప్రభుత్వ విధాన రూపకల్పనకు వారధిగా నిలిచింది.

# జగన్ పాలనలో రాయలసీమలో రక్తపుటేరులు పారాయి: బీసీ జనార్దన్

గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి బీసీ జనార్దన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో రాయలసీమలో రక్తపుటేరులు పారాయని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని... ఇక్కడ పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. "రప్పా.. రప్పా.. నరుకుతాం అంటూ ఫ్యాక్షన్ డైలాగులు చెబుతుంటే ఏ పారిశ్రామికవేత్త అయినా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారా?" అని జగన్‌ను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. ఆ భయానక వాతావరణం వల్లే గతంలో ఉన్న పరిశ్రమలు కూడా ఏపీని వదిలి పారిపోయాయని మండిపడ్డారు. డెవలప్‌మెంట్‌కు ఎప్పుడూ చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని వైసీపీ నేతలు ఈరోజు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వంపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వ కార్యాచరణ వల్ల ఎన్నో కొత్త పరిశ్రమలు రాయలసీమకు క్యూ కడుతున్నాయని మంత్రి వెల్లడించారు. కేవలం పరిశ్రమలు మాత్రమే కాకుండా... సీమ ప్రాంతాన్ని ఒక మెగా 'హార్టికల్చర్ హబ్' (ఉద్యానవన హబ్) గా మారుస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయలసీమ ప్రజలే ఆ 'గొడ్డలి పార్టీ'కి బుద్ధి చెప్పబోతున్నారని, వారికి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు.

# వాళ్ల కోసమే పవన్ పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నారు: నాగబాబు

ఏపీలో పార్టీ బలోపేతంపై జనసేన పూర్తి స్థాయిలో దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా జనసేన పార్టీ రాబోయే ఎన్నికల నేపథ్యంలో సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళుతోంది. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నట్లు జనసేన అగ్రనేత, ఎమ్మెల్సీ నాగబాబు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకు పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ జనసేన అభ్యర్థులను నిలబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నాగబాబు తెలిపారు.

గిరిజన హక్కుల పరిరక్షణ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖను తీసుకున్నారని చెప్పారు. కురుడి, డుంబ్రిగూడ, బల్లగరువు, పోతంగి, అనంతగిరి, పాడేరు, అరకు, పెద్దబాడు వంటి గిరిజన ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ స్వయంగా పర్యటించి సమస్యలు అర్థం చేసుకున్నారని చెప్పారు.

'అడవితల్లి బాట' కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాలకు రూ.1,005 కోట్లతో సుమారు 1,069 కిలోమీటర్ల రోడ్లు నిర్మించారని తెలిపారు. పీఎం జన్మన్ నిధుల నుంచి రూ.555 కోట్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.2,525 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనంగా రూ.50 కోట్లు కేటాయించి గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. బాక్సైట్ మైనింగ్, హైడ్రో ప్రాజెక్టుల విషయంలో పర్యావరణం, గిరిజనుల జీవన విధానానికి ఎలాంటి హాని కలగకుండా చూస్తామని స్పష్టం చేశారు.

# ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి: సీఎం

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇది యావత్ దేశానికి గర్వకారణంగా నిలవాలి. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా రూపుదిద్దుకుంటున్న అమరావతిలో మేం భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టర్లు పనిచేయాలి" అని సూచించారు.

నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువు కంటే ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు రాష్ట్రానికి ఐకానిక్ నిర్మాణాలుగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

ప్రస్తుతం రాజధాని పరిధిలో రూ.50,999 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్‌ఫ్రా, ఎల్పీఎస్ ఇన్‌ఫ్రాతో పాటు కీలకమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పనుల వేగవంతానికి అవసరమైన యంత్రాలు, మానవ వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు పనుల్లో నిమగ్నమై ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా కొండవీటి వాగు, పాలవాగులను వెడల్పు చేస్తున్నామని తెలిపారు.

గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారని, రెండేళ్లుగా తాము మళ్లీ పనులను గాడిలో పెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలోని పవిత్ర క్షేత్రాల నుంచి మట్టి, నీరు తెచ్చి పునీతం చేసిన ఈ ప్రాంతంలో నిర్మాణాలను అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, అయినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు.

నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం అవుతానని తెలిపారు. నిర్మాణాలు పూర్తయ్యాక, ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ సమీక్షలో సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాం.. ఆస్తులు జప్తు చేశాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగును రికార్డు స్థాయిలో దాదాపు సున్నాకు చేర్చామని, దీని కారణంగా ఏపీలో నేరాల రేటు ఏకంగా 14 శాతం తగ్గిందని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు.

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూకటి వేళ్లతో పెకలించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వింగ్ 'ఈగల్' టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని హోంమంత్రి కొనియాడారు. ఈ స్పెషల్ ఆపరేషన్ల ద్వారా ఇప్పటివరకు దాదాపు 1.20 లక్షల కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, శాస్త్రీయ పద్ధతుల్లో పూర్తిగా దహనం చేసినట్లు తెలిపారు. కేవలం మత్తు పదార్థాలను సీజ్ చేయడమే కాకుండా... అంతరాష్ట్ర స్మగ్లర్లకు చెందిన సుమారు రూ. 24 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసిందని వెల్లడించారు.

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు మాఫియాపై ఉక్కుపాదం మోపేలా రాబోయే రోజుల్లో ఏజెన్సీ ఏరియాల్లో తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని, డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించడానికి 'ఈగల్' కొత్త వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామని అనిత తెలిపారు.

# వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు.

గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది.

తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

# నా సొంత స్థలాన్ని ఆక్రమించుకుని వైసీపీ కార్యాలయం కట్టారు అశోక్ గజపతిరాజు

ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా ఈ ల్యాండ్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని, తాము ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయనగరంలోని సదరు భూ రికార్డులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తన తాత ముత్తాతల కాలం నాటి సొంత భూమిని కాపాడుకునేందుకు ఎంతటి న్యాయపోరాటం చేయడానికైనా సిద్ధమేనని అన్నారు.

# ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం.. ఆ తేదీ తర్వాత పెట్రోల్ బండ్ల రిజిస్ట్రేషన్ బంద్

అమల్లోకి వస్తుంది.

ఈ కొత్త పాలసీలో భాగంగా, 2027 జనవరి 1వ తేదీ నుంచి ఢిల్లీలో కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా నిషేధిస్తారు. ఆ తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అదేవిధంగా, 2028 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెట్రోల్, సీఎన్‌జీ టూవీలర్ల రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేయనున్నారు.

కొత్త విధానం ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసేవారికి 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. కార్ల విషయానికొస్తే, రూ. 30 లక్షల లోపు ఎక్స్–షోరూమ్ ధర ఉన్న వాహనాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, కార్లు, తేలికపాటి గూడ్స్ ట్రక్కులు, గ్రామీణ సేవా వాహనాలతో సహా అన్ని రకాల వాహనాలకు ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రైతుల పాలిట విలన్‌గా మారిన ముఠా అరెస్ట్

## నంద్యాల ఎస్పీ సునీల్ షరాస్ స్పెషల్ డ్రైవ్‌తో దొంగలు కటకటాల్లోకి

## ట్రాన్స్‌ఫార్మర్ల ముఠా నుంచి రూ.1.08 లక్షల సొత్తు స్వాధీనం

కోవెలకుంట్ల:,(కింగ్)

రైతుల పంటలకు తీరని నష్టం కలిగిస్తున్న అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ దొంగల ముఠా ఆటను నంద్యాల పోలీసులు కట్టించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షరాస్ ఆదేశాలతో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు కీలక నిందితులను అరెస్టు చేసి, 30 కిలోల రాగి వైరు, రూ. 1,08,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.



ఎలా పట్టుబడ్డారు?

ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కోవెలకుంట్ల సిఐ పి. హనుమంత నాయక్ పర్యవేక్షణలో రేవనూరు ఎస్ఐ ఎస్. దనంజయులు, సిసిఎస్ సిఐ సురేష్ మరియు సిబ్బంది 28.06.2026 సాయంత్రం 17:30 గంటలకు రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లంపాడు – లింగాల గ్రామాల మధ్య వాటర్ ట్యాంక్ వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరు అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ దొంగల ముఠా సభ్యులుగా తేలింది.



అరెస్టైన నిందితులు:

1. అంకుష్ అభిమాన్ భోస్లే (40), సిర్సి ఖుర్ద్, పర్భణి జిల్లా, మహారాష్ట్ర (ఎ–1)
2. సంజయ్ లక్ష్మణ్ హర్‌గోమ్కర్ (24), లోహగాన్, పర్భణి జిల్లా, మహారాష్ట్ర (ఎ–2)

మూడు కేసుల్లో రికవరీ:

1. రేవనూరు పిఎస్ క్రైమ్ నం. 04/2026: 30 కిలోల రాగి వైరు + రూ. 15,700/–
2. బండి ఆత్మకూరు పిఎస్ క్రైమ్ నం.13/2026: రూ.18,000/–
3. నంద్యాల తాలూకా పిఎస్ క్రైమ్ నం.12/2026: రూ.50,000/–

మొత్తం రికవరీ విలువ: రూ. 1,08,000/–

రైతులకు తీవ్ర నష్టం: ఈ ముఠా 25.02.2026న బండిఆత్మకూరులో 50 కిలోల రాగి వైరు, 18.01.2026న పులిమిద్దిలో రూ.1.4 లక్షల విలువైన రాగి వైరు, 24.02.2026న కలుగొట్లలో 50 కిలోల రాగి వైరు చోరీ చేసి రైతుల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది.

కోవెలకుంట్ల సిఐ హెచ్చరిక: "ఈ ముఠా చాలా రోజులుగా రైతులను ఇబ్బంది పెడుతోంది. రాత్రి వేళల్లో పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలి. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటాం" అని కోవెలకుంట్ల సిఐ పి. హనుమంత నాయక్ తెలిపారు.

కేసును త్వరితగతిన చేధించిన ఎస్ఐ దనంజయులు, సిసిఎస్ సిఐ సురేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షరాస్ ప్రత్యేకంగా అభినందించారు.


# పవన్ కల్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన పూజా హెగ్డే..?

## అవకాశాలు తగ్గి వెనుకబడ్డ పూజా హెగ్డే

## 'ఓజీ 2'లో పూజా హెగ్డేను ఎంపిక చేసినట్టు సమాచారం

## గతంలో పవన్ సరసన ఛాన్స్ మిస్ అయిన పూజ

బుట్టబొమ్మ పూజా హెగ్డేకి కొంత కాలంగా అవకాశాలు తగ్గిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా హెగ్డే బంపర్ ఆఫర్ కొట్టేసినట్టు ఫిలిం నగర్ టాక్. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఛాన్స్ కొట్టేసినట్టు వార్తలు వస్తున్నాయి. పవన్, దర్శకుడు సుజిత్ కాంబినేషన్లో వచ్చిన 'ఓజీ' సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ 2' తెరకెక్కబోతోంది. ఈ సినిమాలో పూజా హెగ్డేను తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే పూజ లక్కీ ఛాన్స్ కొట్టేసినట్టే.



గతంలోనే పవన్, పూజా హెగ్డే కాంబినేషన్ సెట్ అవ్వాల్సింది కానీ... కానీ, డేట్స్ సమస్య కారణంగా ఆగిపోయింది. హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్', క్రిష్ జాగర్లమూడి ప్రాజెక్ట్‌లలో మొదట పూజా పేరు వినపడినా వర్కవుట్ అవ్వలేదు. ఒకవేళ ఇప్పుడు 'ఓజీ 2' వార్త నిజమైతే... వరుస ఫెయిల్యూర్స్‌తో సైలెంట్ అయిన పూజా హెగ్డేకు, ఈ మెగా ప్రాజెక్ట్ ఒక స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ లా మారబోతోంది.

# డి ఎ ఇచ్చారు. అరియర్స్ మరిచారు.

మహానంది ,(కింగ్)

మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు నూతన డి ఏ ను అధికారులు ఇచ్చారు... కానీ ఇంక్రిమెంట్స్, అరియర్స్ మాత్రం మర్చిపోయారని తెలుస్తుంది. మహానంది దేవస్థానంలో పర్మినెంట్ ఉద్యోగులకు రెండు సంవత్సరాల పైనే రావాల్సిన అరియర్స్ ఇంతవరకు విడుదల చేయలేదని సమాచారం. ఉద్యోగుల జీతభత్యాల విషయంలో దేవస్థానం అధికారులు సానుకూలంగా ఉన్న అరియర్స్ విషయంలో ఎందుకు జాప్యం జరుగుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు రెండు సంవత్సరాలు పైనే ఇంక్రిమెంట్లు, డి ఏల అరియర్స్ విషయంలో మాత్రం నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని విమర్శలు విలువస్తున్నాయి. ప్రభుత్వం/ దేవాదాయ శాఖ లెక్కల అంచనాల ప్రకారం మొత్తం బకాయిలు ఒకేసారి చెల్లించడానికి అవకాశం లేదని విడతలవారీగా బడ్జెట్ సంవత్సరం ప్రారంభం నుండి ముగిసేలోపు మూడు లేదా నాలుగు విడతల్లో అరియర్స్ బకాయిలు విడుదల చేసే విధంగా ఆదేశాలు ఉన్నట్లు ఆలయ వర్గాల బోగట్ట. కానీ దేవస్థానంలో పనిచేసే పర్మినెంట్ అందరి ఉద్యోగుల జాబితా ఆన్లైన్లో కంప్యూటర్లలో నిక్షిప్తమై ఉంటుంది. దేవాదాయ శాఖ నెట్వర్క్ లో కూడా వీరి జాబితా వెలుగుబడే అవకాశం ఉంది. కానీ కింది స్థాయికి ఇబ్బంది మాత్రం అందరి జాబితాలకు సంబంధించి క్రోడీకరించాలంటే చాలా సమయం పడుతుంది అని జీవోలో పేర్కొన్నట్లు మూడు నాలుగు విడతల్లో అందరి జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. వీరందరి సమాచారం సేకరించి అరియర్స్ విడుదల చేయాలంటే చాలా సమయం పడుతుంది అని అరియర్స్ ఫైళ్లను ముందుకు కదిలించడానికి కీలకంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులు తమ తోటి ఉద్యోగులకు, క్రింది సాయి సిబ్బందికి తెలియజేస్తున్నట్టు తెలుస్తుంది. సాధారణంగా మాన్యువల్ గా ఒక్కొక్క ఉద్యోగులకు సంబంధించి రెండు సంవత్సరాల నుండి రావాల్సిన అరియర్స్ బకాయిలు లెక్కించడం, నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు చేరవేయడం సాధ్యమయ్యే పనేనా అని చేతులు ఎత్తేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సాధారణంగా ప్రతి ఉద్యోగికి సంబంధించి రావలసిన జీతభత్యాలు అరియర్స్, ఇంక్రిమెంట్లు క్షణాల్లో సంబంధిత శాఖ ఆన్లైన్ లో బటన్ నొక్కితే అందరి బాగోతం బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరి ఆలస్యానికి కారణంగా ఏమిటి, బడ్జెట్ ఎంత ఉంది, ఎంత వినియోగించాము, ఎందుకు వినియోగించుకోలేకపోయాము, మిగిలిన మొత్తాన్ని ఏం చేయాలి లోటు బడ్జెట్ ఎంత, ఆదాయం ఖర్చులు ఎంత అనేదానిపై ఒక అవగాహన కొస్తే ఎలాంటి సమస్యలు ఉండవని అంతా సవ్యంగా సాగుతుందని సమాచారం. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల్లో ఏముంది ,ఆ ఆదేశాలు ఎంతవరకు అమలు అవుతున్నాయి అనేది తెలియాల్సి ఉందని ఆలయ ఉద్యోగుల్లో గుసగుసలు వినవస్తున్నట్లు తెలుస్తుంది.

# ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం

## -జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి.

రాజమండ్రి,,(కింగ్)





ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన లేకపోతే ఆర్థికంగా నష్టపోవలసి వస్తుందంటూ 100 కి 80 శాతం రోగాలు వాటి అంతట అవే పోతాయని 15 శాతం కొద్దిపాటి ఖర్చుతో నయం చేసుకోవచ్చని 5 శాతం రోగాల పట్ల జాగ్రత్తలు తీసుకొని డాక్టర్లను సంప్రదించ వలసి ఉంటుందని డాక్టర్ బ్రహ్మారెడ్డి గారు గౌతమి ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం రాజమండ్రిలో జనవిజ్ఞాన వేదిక ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడం,మానవ సంబంధాలు, సమస్య పరిష్కార నైపుణ్యం, నాయకత్వ లక్షణాల వంటివి లేక పోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు తక్కువ అన్నారు.జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణాజీ మాట్లాడుతూ ఈనాడు సమాజంలో మూఢనమ్మకాలు విద్యావంతుల్లోనే ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వాలు విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపటం లేదని, ప్రజల్లో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని,మేధావులుగా ఉన్నవారు వాటి పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి విశ్వనాథ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్య, ఆరోగ్యం, మూఢనమ్మకాలు, ప్రశ్నించే స్వభావం, శాస్త్రీయ దృక్పథం మరియు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతల మీద అవగాహన కల్పిస్తుందని,దీనిలో భాగంగా విద్యార్థులలో గత 38 సంవత్సరాల నుండి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, మేధావి వర్గం మౌనంగా ఉండకుండా పాల్గొనాలని సమాజ అభివృద్ధి కి తోడ్పడాలని పిలుపు ఇచ్చారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు సేతు రామేశ్వర రెడ్డి, జాతీయ సాంస్కృతిక విభాగం కన్వీనర్ దప్పు శీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు యోహాన్ బాబు, జాతీయ ఉపాధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ సమాజ హితం కోసం జనవిజ్ఞాన వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.లోకల్ నాయకులు చెక్క తాతారావు,నాగిరెడ్డి, జాన్ బాబు,శ్రీ రంగం విశ్వనాథం, మచిలీపట్నం అమర, కె.సుబ్బరాజు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి విశ్వనాథ్ ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, తూర్పుగోదావరి జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా ఉందుర్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్.బి.జాన్ బాబు, కోశాధికారిగా విశ్వనాథం,మహిళా విభాగం అధ్యక్షురాలుగా డాక్టర్ సృజన మరియు ముగ్గురు కార్యదర్శులు, ముగ్గురుఉపాధ్యక్షులు ఇద్దరు గౌరవ అధ్యక్షులు మరియు పదిమందికార్యవర్గ సభ్యులను ఎంపిక చేసుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కమిటీకి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏలూరు పార్లమెంట్ అబ్సర్వర్, ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసిన కైకలూరు జనసేన నాయకులు

కైకలూరు ,(కింగ్)

జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ ఏలూరు పార్లమెంట్ అబ్సర్వర్‌గా నియమితులైన రాజానగరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరులో నిర్వహించిన పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సమావేశం వేదికగా శ్రీ బత్తుల బలరామకృష్ణ కలిసి, శాలువా కప్పి, సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గాల వ్యాప్తంగా సమన్వయంతో ముందుకు సాగడంపై ఈ సందర్భంగా చర్చించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), ఏలూరు పార్లమెంట్ సమాచార కమిటీ సభ్యులు శ్రీమతి తోట లక్ష్మీ, కార్మిక శాఖ బోర్డు స్టేట్ డైరెక్టర్ శ్రీ నల్లగోపుల చలపతి, కైకలూరు వైస్




ఎంపీపీ మంగనేని రామకృష్ణ, జనసేన నాయకులు తులసి పూర్ణ, పెరుగు నాగరాజు, బొక్క వెంకట్ రావు, కైకలూరు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సొంటి రాజేశ్వరి మరియు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎల్ ఏ డా. కామినేని శ్రీనివాస్

ముదినేపల్లి ,(కింగ్)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు గ్రామములో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కామినేని ముందుగా రైతులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకులతో కలిసి నాగలితో పొలం దున్నీ రైతులను ఉత్తేజ పరిచారు. తాము కూడా రైతు కుటుంభమే అని తెలియజేసారు. అనంతరం సమావేశంలో పాల్గొని కూటమి పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని అన్నదాత సుఖీభవ పధకంతో రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలనే ధృడ సంకల్పంతో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## 27వ వార్డులో ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం,(కింగ్)

విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఈరోజు 27వ వార్డు పరిధిలోని శ్రీ శ్రీ రామాలయం మరియు శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ ఆలయం నూతన చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





అనంతరం శ్రీ శ్రీ ఎరుకమాంబా అమ్మవారి ఆలయం నూతన చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి తో కలిసి, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి మరియు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులను అభినందిస్తూ, దేవాలయ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కూటమి నాయకులు, బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాడుతున్న వారిపై పోలీసులు దాడి..

## 3గురు వ్యక్తులు అరెస్ట్

గోకవరం,(కింగ్)

రంపఎర్రంపాలెం గ్రామ శివారులో తోటలో పేకాట ఆడుతున్నరన్నా సమాచారంతో గోకవరం ఎస్సై వి. ఎన్.వి.పవన్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా ఎస్సై బి. నాగమణి, సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు సోమవారం ఆయన తెలిపారు. ఈ దాడిలో మొత్తం ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని,



వారి వద్ద నుండి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, పేకాట జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలంలో జరుగుతున్న పేకాట, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏ సమాచారం ఉన్న తన మొబైల్ నంబర్ 9440904830 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై తెలిపారు.

## వాడబలిజ కుటుంబానికి అండగా వాసుపల్లి దాతృత్వం దహన ఖర్చులకు రూ. 10,000/- సాయం చేసిన దక్షణ మాజీ ఎమ్మెల్యే

విశాఖపట్నం,(కింగ్)

దక్షిణ నియోజకవర్గ పేదల పాలిట ఆపద్బాంధవుడు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. 34వ వార్డు అచ్చియమ్మ పేట వాడబలిజ వర్గానికి చెందిన పిరిపిల్లి అప్పారావు భార్య పిరిపిల్లి యర్రమ్మ దహన ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ₹10,000/-లు ఆర్థిక సహాయం చేశారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిందని స్థానిక 34 వ వార్డు స్థానిక నేతలు ద్వారా విషయం తెలుసుకొని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించారు. లికుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో ధైర్యం నింపారు. ఇంటి దీపం ఆరిపోవడం అంటే ఎవరు ఆ లోటు పూడ్చలేనిది అన్నారు. ఎటువంటి సహాయానికైనా తాను అందుబాటులో ఉంటానని అధైర్య పడకుండా జీవితాన్ని ముందుకు సాగించాలని కుటుంబ సభ్యులను ఓదార్చరు. బాధితుడు అప్పారావు మాట్లాడుతూ పిలిచిన వెంటనే పలికే ఒకే ఒక్క నాయకుడు తమ వాసుపల్లి గణేష్ కుమార్ అని కొనియాడారు. తమ కులానికి చెందిన వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గ పేదల బంధువుగా



అందర్నీ ఆదుకోవడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కార్యక్రమంలో స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, స్టేట్ మహిళా నాయకురాలు రిసు అనురాధ,వైస్సార్సీపీ జిల్లా మత్స్యకర ప్రెసిడెంట్ వాసుపల్లి ధనరాజు, జిల్లా స్టూడెంట్ సెల్ ఉపాధ్యక్షులు గరికిన వెంకటేష్, జిల్లా వాలంటరీ విభాగం ఉపాధ్యక్షులు దూడ అప్పరావు,వైట్,వార్డ్ నాయాకులు ఉమ్మిడి రాజేష్,ఫిష్ మార్కెట్ ప్రెసిడెంట్ వాసుపల్లి నారాయణ,34 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశం

విశాఖపట్నం,(కింగ్)

విశాఖ ఓ ప్రైవేట్ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గానికి 28 మంది తో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ఐదు రోజులపాటు జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశాలు. రోజుకు రెండు నియోజకవర్గాలు చొప్పున



సమావేశాలు.రేపు జనసేన పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొత్త ఒరవడి కి స్వీకారం చుట్టారు.నైపుణ్యం ఉన్న నాయకులను తయారు చేయాలనే ఉద్దేశంతో నూతన విధానంతో ముందుకు వెళ్తున్నారు.వినాశనమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంలో కూటమి నాయకులు విజయంతమయ్యారు.నిర్వీర్యం అయిపోయిన గ్రామపంచాయతీలకు పవన్ కళ్యాణ్ జీవం పోసారు.కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు.

నూతన విధానం తో జనసేన పార్టీ పునర్నిర్మాణం జరుగుతుంది.పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, అన్ని విధాల పార్టీని, సిద్ధం చేసేందుకు ఈ ప్రక్రియ.

భోగాపురం పూర్తిస్థాయిలో, సిద్ధమయ్యాంతవరకు విశాఖ ఎయిర్పోర్ట్ ని కొనసాగిస్తే మంచిదని నా అభిప్రాయం.

ఏజెన్సీ ప్రాంతంలో కూటమి పోటీ చేసి

ఆ ప్రాంతాన్ని కైసం చేసుకోవాలనేది కూటమి ప్రయత్నం.

## ఘనంగా జ్యేష్ఠ పౌర్ణమి వేడుకలు!

విశాఖపట్నం,(కింగ్)

.ఇసుక కొండ పై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవాలలో భాగంగా జ్యేష్ఠ పౌర్ణమి వేడుక 29-06-2026 సోమవారం నాడు వైభవంగా జరిగింది . శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు ఫణిహారం నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు , కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4:00 గంటల నుండి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి నూతనంగా నిర్మించిన క్యూ కాంప్లెక్స్ ద్వారా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మూడు బ్యాచ్ లలో మొత్తం 185 దంపతలు స్వామి వారి వ్రతం చేయించుకున్నారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష




వస్త్రం ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు . ధర్మ కర్తల మండలి చైర్మన్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో 2000 భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారికి చక్ర స్నాన కార్యక్రమం మరియు ధ్వజావరోహణం నిర్వహించారు. ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉప్పవరంలో పల్స్ పోలియో కార్యక్రమం

అచ్యుతాపురం,(కింగ్)

అచ్యుతాపురం మండలం ఉప్పవరం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందును అందించారు. ఈ కార్యక్రమం గౌరవ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు జరిగింది.



ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, తల్లిదండ్రులు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కూలిశెట్టి సత్తిబాబు, టీడీపీ నాయకులు కోలగాని శేషు, జనసేన నాయకులు చిన్ని దొరబాబు, కోమాకుల రవిప్రసాద్, పల్లెల రామగణేష్, డాక్టర్ నాగ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# కొంగ సింగి గ్రామం నుండి దైవ దర్శనానికి భక్తిశ్రద్ధలతోభక్తులు ప్రయాణం

గొలుగొండ, ,(కింగ్)

మండలంలో కొంకసింగి గ్రామానికి చెందిన భక్తులను ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజా నాయకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవీఆర్) గారి ఆశీస్సులతో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకుల ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాల దర్శనార్థం ఈరోజు ఘనంగా సాగనంపారు.



ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా భక్తులు అన్నవరం దేవస్థానం, సింహాచలం దేవస్థానం, రుషికొండ మరియు దేవిపురం పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.

ఈ కార్యక్రమంలో దంట్ల బాబ్జి, 10వ వార్డు నాయకుడు కొర్రాయి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి చిరంజీవి, పరవాడ సత్తిబాబు, సర్పంచ్ యలమంచిలి వరహాలు, వైస్ సర్పంచ్ కసవరాజు రమణ తదితరులు పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ భక్తులకు సేవలు అందిస్తున్న ఎంవీఆర్ గారిని అభినందించారు

# కరణం ధర్మశ్రీని విమర్శించే ముందు మీరెక్కడి నుంచి వచ్చారో చూసుకోండి!

అచ్యుతాపురం,(కింగ్)

ఎమ్మెల్యే విజయ్ కుమార్‌పై వైసీపీ మండల అధ్యక్షుడు శంకర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజం

అభివృద్ధి మరిచి వ్యక్తిగత దూషణలు, అక్రమ కేసులతో రాజకీయాలు చేయొద్దని హెచ్చరిక



అచ్యుతాపురం ఎలమంచిలి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీపై స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్చేసిన"స్థానికేతరుడు" వ్యాఖ్యలను అచ్యుతాపురం మండల వైసీపీ అధ్యక్షుడు శంకర్ రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అభివృద్ధిలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు.దేశంశెట్టి శంకర్రావుమాట్లాడుతూ, కరణం ధర్మశ్రీ కుటుంబానికి మావిడాడ, కొత్తూరు గ్రామాలతో దశాబ్దాల చరిత్ర ఉందని, వారి కుటుంబ సభ్యులు ఆ ప్రాంతంలో మునసబులుగా సేవలందించారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని "స్థానికేతరుడు" అనడం హాస్యాస్పదమని, ముందుగా ఎమ్మెల్యే తన గతాన్ని పరిశీలించుకోవాలని సూచించారు.

నియోజకవర్గంలో బ్యాంకు సమీపంలో మురుగునీటి సమస్యతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, గ్రామాల చుట్టూ ఫెన్సింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సెజ్ కాలనీలో గతంలో పెంచిన వందలాది చెట్లను అధికార పార్టీ నాయకులే నరికివేశారని, దీనిపై ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.అభివృద్ధి చేయలేక ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఎమ్మెల్యే అసహనంతో ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని శంకర్ రావు మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, వ్యక్తిగత విమర్శలు, అక్రమ కేసులు, రాజకీయ కక్షసాధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అధికారం శాశ్వతం కాదు... ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయండి. అభివృద్ధిపై దృష్టి పెట్టండి, వ్యక్తిగత దూషణలు మానుకోండి" అని ఎమ్మెల్యేకు శంకర్ రావు ఘాటుగా హెచ్చరించారు.

# ఆశ వర్కర్ బంగారమ్మ మృతి. పలువురు నాయకులు సంతాపం.

సాలూరు,(కింగ్)

పాచిపెంట మండలం. కోటికి పెంట గ్రామానికి చెందిన సీనియర్ ఆశ వర్కర్ బంగారమ్మ మృతి కి సంతాపం తెలిపిన ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు సిఐటియు నాయకులు ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పి మంజుల.నిర్మల. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు. కే పార్వతీదేవి. మండల నాయకులు కోరాడ ఈశ్వరరావు. ఆదివాసి సంఘం నాయకులు జెన్నీ రామయ్య సంతాపం వ్యక్తం చేశారు. బంగారమ్మ నిర్వాసిత గ్రామమైన కోటికి పంట గ్రామం నుండి తమ విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో సేవ చేశారని. అధికారుల నుండి ఎంతో పేరు తెచ్చుకున్నారని అటువంటి మంచి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి భద్రత కల్పించాలని కోరారు. నిర్వాసిత గ్రామం సర్వం కోల్పోయినటువంటి నిర్వాసితులు కుటుంబం నుంచి ఆ కుటుంబానికి పెద్దదిక్కు బంగారమ్మ మృతి చెందడం వలన ఆ కుటుంబం అనాథ అయిందని అధికారులు ఆ కుటుంబానికి ఆదుకోవాలని అలాగే ఒకరికి ఉద్యోగం కల్పించి భద్రత ఇవ్వాలని కోరారు. కోటికి పెంట గ్రామానికి చెందిన ఆశా వర్కర్ బంగారమ్మ మృతికి మాజీ సర్పంచులు. సలాది అప్పలనాయుడు. ఇజ్జడ అప్పలనాయుడు. పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

# పార్వతీపురం మన్యం జిల్లాకు నూతన జాయింట్ కలెక్టర్ & అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వైశాలి ఆర్., ఐఏఎస్.

పార్వతీపురం ,(కింగ్)

పార్వతీపురం మన్యం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా వైశాలి ఆర్., ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కలెక్టర్ వారి కార్యాలయ సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా ప్రజల సంక్షేమం, పారదర్శక పరిపాలన మరియు సమగ్ర అభివృద్ధికి వారి నాయకత్వంలో జిల్లా మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతల స్వీకరణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.




# ఏపీపిటిడి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధా నాయుడు.

సాలూరు.,(కింగ్)

ఏపీపి టిడి (ఏపీఎస్ఆర్టీసీ) సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి పార్వతిపురం మన్యం జిల్లా కార్యదర్శి బలగ.రాదానాయుడు అన్నారు. సోమవారం అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో కార్మికులతో కలిసి ఆమె సీనియర్ అసిస్టెంట్ రామారావుకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పార్వతీపురం పాలకొండ సాలూరు డిపోలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వీరికి ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వలే జీతాలు చెల్లించాలని,ఆర్టీసీ యాజమాన్యం ద్వారా గాని ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా గాని వేతనాలు చెల్లించి అన్ని ఆర్టీసీ ఆసుపత్రులలో ఉచిత వైద్య సౌకర్యాలు అందించాలన్నారు.ఆర్టీసీ రిక్రూట్మెంట్ లో భాగంగా ఆర్టీసీ ఉద్యోగాల్లో వీరికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.వీరికి మేనేజ్మెంట్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తూ మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవు సదుపాయం కల్పించాలన్నారు. డిపార్ట్మెంట్ ద్వారా విడుదలైన సర్కులర్ ద్వారా వీరికి జాతీయ, రాష్ట్రీయ, సెలవులతో పాటు వారానికి ఒకరోజు సెలవు దినం ప్రకటించాలన్నారు. అవుట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వీరికి మేనేజ్మెంట్ ద్వారా ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు.ఈ సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమం చేపట్టి డిమాండ్లను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ డిపోలకు చెందిన కె.శివ సాయి, సిహెచ్ వెంకటేష్ కె.గణపతి ఎస్కే కరీం కె.కిరణ్ కుమార్ ఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడదూరం... విమర్శల్లో మాత్రం ముందున్నారు

అచ్యుతాపురం ,(కింగ్)

ఎమ్మెల్యే విజయ్ కుమార్‌పై కో-ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్ తీవ్ర విమర్శలు

కరణం ధర్మశ్రీపై వ్యక్తిగత దూషణలు మానేసి ప్జా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు చేస్తున్నారని అచ్యుతాపురం ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీపై స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేస్తున్న విమర్శలు ఆయన అభివృద్ధి వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని విశాఖపట్నం కో-ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్ విమర్శించారు. రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధి గురించి అవగాహన లేకుండా ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.



కరణం ధర్మశ్రీ గారిని విమర్శించే ముందు తన వెనుక ఉన్నవారిలో నిజమైన నాయకులు ఎంతమంది ఉన్నారో ఎమ్మెల్యే ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ధర్మశ్రీ, ప్రసాద్ గారి కార్యాలయాల వద్ద ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, కార్యకర్తలు కనిపించడం వారి ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు.

మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగి, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, ఐదుసార్లు పోటీ చేసిన కరణం ధర్మశ్రీ వంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎమ్మెల్యే స్థాయికి తగదని అన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మరవలేరని గుర్తు చేశారు.అనకాపల్లి జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వాటిని పట్టించుకోకుండా విమర్శలకే పరిమితం కావడం బాధాకరమని నర్మాల కుమార్ అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే రానున్న రోజుల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు."ప్రెస్‌మీట్లు, వ్యక్తిగత విమర్శలు కాదు... ప్రజలకు చేసిన పనులే నాయకుడికి నిజమైన గుర్తింపు. అభివృద్ధిపై దృష్టి పెట్టండి" అని ఎమ్మెల్యేకు నర్మాల కుమార్ హితవు పలికారు.

# రైతు పక్షపాతి చంద్రబాబు - ఎమ్మెల్యే విజయచంద్ర.

పార్వతీపురం.,(కింగ్)

పార్వతీపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు సంక్షేమమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతోందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని ఆయన కొనియాడారు. సోమవారం సీతానగరం మండలం ఆర్. వెంకంపేట గ్రామంలో నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులతో కలిసి నారుమడిలో వరి విత్తనాలు చల్లి, సాంప్రదాయ అరక పట్టి దుక్కు దున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ చేపట్టామని తెలిపారు. సాగు కాలంలో ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ప్రారంభం చేసుకున్న శ్రీ సౌజన్య హాస్పిటల్స్ నీ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు.

**అత్యాధునిక వైద్య సేవలతో కూడిన ఇంటెన్సివ్ కేర్ మరియు కార్డియాక్ కేర్ యూనిట్లు అందుబాటులోకి రావడం గొప్ప విషయం.**

పార్వతీపురం,(కింగ్)

. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం, బైపాస్ రోడ్డులో గల శ్రీ సౌజన్య హాస్పిటల్స్ అత్యాధునిక వైద్య సేవలతో కూడిన ఇంటెన్సివ్ కేర్ మరియు కార్డియాక్ కేర్ యూనిట్లు అందుబాటులో కి తీసుకువస్తూ ఆదివారం నూతనంగా ప్రారంభం చేసుకున్న ఆసుపత్రిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు సోమవారం స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు గారు ఆసుపత్రిని సందర్శించడం జరిగినది. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జోగారావు గారికి డా, పి.బి. పి.ఆర్ నాయుడు (నాని) సాదర స్వాగతం పలకగా ఆసుపత్రి మొత్తం కలియతిరిగి అత్యధుని వైద్య సేవలతో కూడిన వివిధ విభాగాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో వైద్యసేవలను ఉన్నతీకరిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటకు వచ్చేందుకు అందుబాటులోకి తీసుకువచ్చిన అత్యవసర సేవలు ఇంటెన్సివ్ కేర్ మరియు కార్డియాక్ కేర్ యూనిట్లు.ప్రారంభించుకోవడం చాలా గొప్ప విషయం అని, మన ప్రాంత ప్రజలు ఇవే సేవలు పొందేందుకు విజయవగరం, విశాఖపట్నం వంటి సుదూర ప్రాంతాలకు అత్యవసర సమయం ప్రయాణించాల్సిన భారం ఇకపై తగ్గనుండటం మన ప్రాంత ప్రజలుకు కొంత ఉపశమనం కలిగించే అంశము అని తెలుపుతూ నాని డాక్టర్ మరియు వారి వైద్య బృందాన్ని, నిరాహకులను ఆయన అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాలవుతూ ప్రజా ప్రతినిధులు, నాయకులు వెంట పాల్గొన్నారు.




# రెండోసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సానా సతీష్ కి

## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు కూటమి శ్రేణులు

రావులపాలెం ,(కింగ్)







రెండోసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సానా సతీష్ కి కోనసీమ జిల్లా ప్రజలు, కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అమలాపురంలో జరగనున్న అభినందన సభకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. అనంతరం ఆయనతో పాటు మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి రావులపాలెం నుండి కొత్తపేట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు అనంతరం కొత్తపేట సెంటర్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# కొత్తఎల్లవరం కసిమి రైతు సేవా కేంద్రంలో ఖరీఫ్ వరి విత్తనాలు పంపిణీ



గొలుగొండ ,(కింగ్)

ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని గొలుగొండ మండలంలోని కె. యల్లవరం మరియు కసిమి రైతు సేవ కేంద్రాల్లో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త యల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు, కసిమి పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కవల మహేష్, కూటమి నాయకులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ నరేష్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం రైతు సేవకేంద్రాల ద్వారా అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న విత్తనాలను వినియోగించుకోవాలని సూచించారు.

# ఆరిలోవ అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ నాటారు

గోలుగొండ ,(కింగ్)



అటవీ విస్తీర్ణాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో గోలుగొండ మండలంలోని ఆరిలోవ అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం ఫారెస్ట్ రేంజర్ కె.వి. రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల అటవీ వృక్షాల విత్తనాలతో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను అటవీ ప్రాంతంలో విసిరారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను చాటుకున్నారు. అడవుల పెంపకం, జీవ వైవిధ్య సంరక్షణలో సీడ్ బాల్స్ కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు

కార్యక్రమంలో ఫారెస్టర్ రామానుజులు, ఫారెస్ట్ గార్డులు ఇందిర, సుధారాణి, ఎం. రమణ, ఉపాధ్యాయుడు కే. బాలచంద్రుడు, స్థానిక నాయకులు, వీఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ కార్యకర్త మృతికి సిఐటియు సంతాపం

అచ్చుతాపురం ,(కింగ్)



అచ్చుతాపురంమండలం దోసూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త మట్ట కృష్ణ తల్లి అర్ధరాత్రి ఆకస్మిత మృతి చెందారు ఈమె మృతికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు , ఎలమంచిలి ప్రాజెక్టు లీడర్ సుజాత అచ్యుతాపురం అంగన్వాడి యూనియన్ నాయకులు పి నారాయణమ్మ, వరలక్ష్మి, రేవతి, సత్యవతి ,సిఐటియు నాయకులు ఆర్ రాము, కె సోము నాయుడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్ రావు మాట్లాడుతూ మట్ట కృష్ణ తల్లి నిన్న జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో చాల ఉత్సాహంగా పాల్గొని అకాల మృతి చెందడం కుటుంబానికి తీరనిలోటని వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో విఫలమై... విమర్శలకు దిగడం హేయం!"

## ఎమ్మెల్యే విజయ్ కుమార్‌పై జడ్పీటీసీ లాలం రాంబాబు తీవ్ర విమర్శలు

## భూదందాలు, రోడ్ల దుస్థితి, ఇసుక కొరతపై ప్రభుత్వాన్ని నిలదీసిన వైసీపీ నేత

అచ్యుతాపురం: ,(కింగ్)



అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేయకుండా, ప్రతిపక్ష నేతలు ముఖ్యంగా ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీపై వ్యక్తిగత విమర్శలకు దిగడం హేయమని అచ్యుతాపురం జడ్పీటీసీ లాలం రాంబాబు మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

అచ్యుతాపురాన్ని అధికార పార్టీ నాయకులు భూదందాలకు కేంద్రంగా మార్చేశారని, సామాన్యుల భూములు, ప్రభుత్వ స్థలాలపై కబ్జాలు, సెటిల్మెంట్లు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. రక్షించాల్సిన నాయకులే భక్షకులుగా మారారని, దీనిపై ఎమ్మెల్యే స్పందించకపోవడం దారుణమన్నారు.

అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉచిత ఇసుక హామీ అమలు కాక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని విమర్శించారు. కొత్త కంపెనీల పేరుతో ప్రచారం చేస్తున్న ప్రభుత్వం అవి ఎవరి హయాంలో వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు, అరెస్టులే ప్రభుత్వ ప్రధాన కార్యాచరణగా మారాయని లాలం రాంబాబు ఆరోపించారు. ప్రజల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతోందని, వాస్తవ పరిస్థితులను స్థానిక నాయకులు అధిష్టానానికి తెలియజేయాలని సూచిస్తూ, వ్యక్తిగత విమర్శలు మానేసి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహిళల పై జరుగుతున్న మోసాలపట్ల అప్రమత్తం గా ఉండాలి

చింతూరు,(కింగ్)



మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని సిఐ చింతూరు గోపాలకృష్ణ గారు పేర్కొన్నారు. మహిళల భద్రత గూర్చి అవగాహన సదస్సును మల్లె తోట గ్రామం లో నిర్వహించారు. పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ మేరకు సోమవారం మల్లె తోట గ్రామస్తులకు అవగాహన కల్పించారు.మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉ ఒడవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగే

యువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చొని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు 112, శక్తి యాప్ ద్వారా వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గోపాలకృష్ణ గారు,యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# APUWJ చింతూరు డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

చింతూరు:,(కింగ్)

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) పోలవరం జిల్లా తొలి సమావేశం చింతూరు డివిజన్ నిమ్మలగూడెంలోని జేకేసీటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎ. వీరబాబు, కార్యదర్శి పి. వెంకట సమక్షంలో చింతూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



చింతూరు డివిజన్ అధ్యక్షుడిగా ఎం.డి. సౌకత్ అలీ (సాక్షి), కార్యదర్శిగా నీలపు రాజేష్ రెడ్డి (హెచ్‌ఎం టీవీ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. ఈశ్వర చారి (ప్రైమ్ 9), ధన్నాన రామారావు (ఆంధ్రపత్రిక), కోశాధికారిగా ఎన్. రమేష్ (విశాలాంధ్ర), సహాయ కార్యదర్శులుగా బి. రాంబాబు (ఆంధ్ర ప్రభ), బి. నాగేంద్ర కుమార్ (సూర్య) ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా టి. వెంకటరామయ్య (మన వార్త), ఎస్. తమ్మయ్య (జనం న్యూస్), ఇ. రమేష్ (సాక్షి), ఎం. శ్రీను (ఈనాడు) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ జాయింట్ సెక్రటరీ ఎం. రామకృష్ణ (టీవీ5), కె. జీవన్ కుమార్ (మహాన్యూస్), జిల్లా ఉపాధ్యక్షులు బాల నారాయణ, ఉదయ్, ఏడుకొండలు, బి. శ్రీను, ఎం. సత్తిబాబు, జి. ప్రభాకర్, ఎ. సూరిబాబు, పి. మోహన్, టి. దుర్గా ప్రసాద్, కోశాధికారి సత్యశేఖర్, సభ్యులు వార్త రమణ, సాక్షి బాబురావు, వి.వి.ఎస్.టి శ్రీనివాస్ రావు, విశాలాంధ్ర భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.

